చైనాకు అణుబాంబుతో అవసరం ఏమిటి?

జూన్ 17 వ తేదీన, సింకియాంగ్ యెడారులలో చైనా తన మొదటి హైడ్రోజన్ బాంబును పేల్చినప్పుడు సింకియాంగ్‌లో బ్రహ్మాండమైన ఉత్సాహాలు బయలుదేరాయి. అదే సందర్భంలో "పీపుల్స్ డైలీ" పత్రిక ప్రత్యేక సంచికను ప్రచురించింది. అందులో ఈ అణ్వాయుధ ప్రయోగం "అన్ని దేశాల ప్రజలకి సంతోషం కలిగించేవార్త" అన్నట్టుగా చెప్పుకుంది.

కాని ఈ వార్త ప్రజలందరికీ సంతోషం కలిగించేవార్త ఎంతమాత్రం కాదు. ఈ భూగోళంమీద వివేకవంతులైన వారెవరికి అది సంతోషం కలిగించదు. సింకియాంగ్‌లో ఆ బాంబును పేల్చినందువల్ల ఏర్పడిన ఆటంధళి పేషుం చైనా ఇరుగుపొరుగు దేశాల ప్రజల వ్యాదయాలలో పెద్ద ఆందోళన కలుగజేసింది. వాతావరణంలో రేడియో ధార్మిక పదార్థాలపాలు ఎక్కువైతే అది ఇప్పటి తరంవారికేగాక, రాబోవు తరాలవారికి కూడా ఎంత భయంకరమైన ప్రమాదమో నేడందరికీ బాగా తెలుసు.

చైనా వారు 1970 దశకం మధ్యభాగాలు వరకూ ఖండాంతర క్షిపణులను ఎక్కువ సంఖ్యలో తయారుచేయజాలరని అమెరికా, బ్రిటన్, జపాను దేశాల సైనిక నిపుణులుఅంటున్నారు. చైనాకు నేడున్న పారిశ్రామిక శక్తి సామర్థ్యాలనుబట్టి వారానిర్ణయానికి వచ్చారు. అంతేగాక సింకియాంగ్ రాష్ట్రీయులో మావో అనుయాయులకూ, వ్యతిరేకులకూ మధ్య తీవ్రమైన సంఘర్షణ జరుగుతోందని విదేశపత్రికలు రాస్తున్నాయి.

అయినప్పటికీ సమీప లక్ష్యాలను చెల్ల దెబ్బతీయగల మధ్యరకం అణ్వాయుధాలను చైనా అద్యతనశాలిలోనే తన సైన్యానికి పప్పయిచేయగల అవకాశం వుంది. ఉదాహరణకు అమెరికన్ నిపుణులు అలాగే అభిప్రాయపడుతున్నారని యు.పి.ఐ. వార్తాసంస్థ తెలియజేస్తోంది. అయితే సముద్రాంతర లక్ష్యాలమీద ప్రయోగించడానికి వీలు లేదని పనికిరావు. అంటే ఇతర దేశాల మంచి చైనాపై జరిగే అణుక్షిపణి దండయాత్రను తిప్పికొట్టడానికివి ఉపయోగపడవు. అందుచేతనే చైనా పేల్చిన హైడ్రోజన్ బాంబు అమెరికా యుద్ధకార్యాలయానికి ఆందోళన కలిగించలేదు. కాని, చాలా ఆసియాదేశాలకు అందులో ప్రత్యేకించి చైనాతో ఉమ్మడి సరిహద్దుగల దేశాలకు ఎక్కువ ఆందోళన కలిగించింది దానికి కారణం వాతావరణంలో రేడియో ధార్మిక పదార్థాలపాలు ఎక్కువ కావడం ఒక్కటేకాదు. మావో సె-టుంగ్ ముఠా పూర్వము చైనాతోని ఫ్యూడల్ ప్రభువు అనుసరించిన రాజ్యవిస్తరణ విధానాన్ని పున రుద్ధరించుతున్నారనేది బహిరంగ రహస్యమే. కొలదికాలం క్రితం పీకింగ్ నాయకులచే రెచ్చగొట్టబడిన చైనా-భారత సరిహద్దు తగాదా అందుకొక ఉదాహరణ. అందుచేత సింకియాంగ్‌లో పేల్చబడిన హైడ్రోజన్ బాంబుపట్ల భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆందోళనను వ్యక్తపర్చడం అకారణమైనదికాదు. తమ దేశంలో కల్లోలాన్ని రెచ్చగొట్టిన తరువాత, తథికమయ్యే కష్టాలనుంచి ప్రజల దృష్టిని మరలింపజేయడానికి మావో అనుయాయులు కొన్ని తీవ్రవాద చర్యలకు దిగవచ్చునని కొంతమంది విదేశీ పరిశీలకుభావిస్తున్నారు. "సరిహద్దు యుద్ధాలకు సిద్ధముగా వుండండి!" అని పీకింగ్ రేడియో తన ప్రజలను ఉద్బోధించినట్లు ఫ్రెంచి పత్రికలు రాస్తున్నాయి.

మరో 8-10 సంవత్సరాల వరకూ చైనా తన సైకివచ్చే దాడులను "తిప్పికొట్టడానికి" ఖండాంతరాలకు పోగల అణుక్షిపణులను తయారుచేయజాలదని పశ్చిమ దేశాల సైనిక నిపుణుల అభిప్రాయం. పీకింగ్ నాయకులకు కూడా ఆ సంగతి తెలుసుననడంలో సందేహం లేదు. అయినప్పటికీ చైనా అణ్వాయుధాలను తయారుచేసుకోవాలని ఎందుకంత తొందరపడుతోంది? ఇది అలంకారికమైన ప్రశ్నకాదు. ఇదే ఆసియా దేశాలకిది ఎంతో ప్రధానమైన ప్రశ్న.

పరిమాణ పరిణామాలు

(చైనాజరిపే అణ్వాయుధ పరీక్షలు, పరిమాణంలోనైన పరిణామాలకు దారితీస్తాయని హెచ్చరిస్తూ హెచ్ పి వ్యాఖ్యాత విక్టోరిలెవ్ ఈ వ్రాస్తున్నారు.

గాలిలోను, నూమిమీద, నీటిలోనూ అణ్వాయుధ పాటపరీక్షలు జరగడాన్ని ఖండిస్తూ మాస్కోలో సంతకాలు చేయబడిన ఒడంబడిక నాల్గవ వార్షికోత్సవం ఇటీవలే జరిగింది.

ఆ ఒడంబడిక ప్రకారము అణుపరీక్షలు ఆగిపోయిన కొన్ని నెలల తరువాత బోలియట్ విజ్ఞానశాస్త్ర పత్రిక యీ విధముగా ప్రకటించింది. "అలాంటి పరీక్షలు ఒకటో రెండులతో పోల్చిచూస్తే ఇప్పుడు రేడియోధార్మిక దూళి కొన్ని వందల రెట్లు తగ్గిపోయింది" క్రిటికస్ వైద్య పరిశోధక సంస్థలు కూడా అలాంటి నిర్ణయానికే వచ్చింది ఈ సంస్థలు ప్రకటించిన నివేదికలప్రకారము గాలిలోని రేడియో ధార్మిక దూళి పర్యావరణంలో 1947 స్థాయికంటే తగ్గిపోయింది.

పొడానికి హానికరం

కాని [illegible] అణ్వాయుధ పరీక్షలు [illegible] యిన్-90 [illegible] ఎక్కువ [illegible] ఇప్పటి పిల్లలకు పిల్లలు పిల్లలు [illegible] అయొడిన్-131, సెసియం- 137 మొదలైన హానికరమైన పదార్థాల పాళ్లు ఎక్కువ అయినట్టు చాలాదేశాల శాస్త్రనిపుణులు చెబుతున్నారు. అందుకు వారు తమ ఆందోళనను కూడా వ్యక్తపరుస్తున్నారు. దీనికి ప్రధానమైన కారణము చైనా జరుపుతున్న అణ్వాయుధ పాటప పరీక్షలే.

జూన్ 17న చైనా ఒక హైడ్రోజన్ బాంబును పేల్చి పరీక్షించింది. ఇంతకు ముందు, క్రిందటి సంవత్సరం అక్టోబరు డిసెంబరు నెలలో మరో చైనాలో అణ్వాయుధపాటుప పరీక్షలు జరుపబడ్డాయి అంటే, ఒక సంవత్సరములోపలే చైనా రేడియో దూళి ఎక్కువగా పడే మూడు ప్రమాదకరమైన అణ్వాయుధ పరీక్షలను జరిపింది.

చైనా ఈ పరీక్షను జరిపిన వెంటనే జపాను అధికారులు పరిశోధనలు జరుపవలసిందిగా తమ శాస్త్రజ్ఞులకు అదేశాలిచ్చారు. వారు జపాను దేశమంతటి పైన వున్నగాలిలో రేడియో ధార్మిక దూళివున్నట్టు తెలుసుకున్నారు. దానితో జపానుప్రజలు చాలాఆందోళన చెందుతున్నారు. వారి ఆందోళనమనం అర్థంచేసుకోవచ్చు. 1966 డిసెంబరు 28 వ తేదీన చైనా జరిపిన అణ్వాయుధ పాటప పరీక్ష తరువాత జపాను వాతావరణంలో రేడియో ధార్మిక దూళి 18 రెట్లు ఎక్కువైంది.

పరిమాదకరమైన పరిణామాలు

ఆసియా ఖండంలోని ఇతర దేశాలపైకూడ యీ ప్రమాదకరమైన రేడియో ధార్మిక దూళిపడినట్టు గమనించబడింది. డిసెంబరులో చైనా అణ్వాస్త్ర పరీక్ష జరిపిన 15 రోజులకు కలకత్తాసమీపాన వున్న జాదవపూర్ విశ్వవిద్యాలయ భౌతిక శాస్త్ర పరిశోధక సంస్థలో పని చేసేవారు అచ్చటగాలిలో రేడియో ధార్మిక దూళి ఎక్కువైనట్టు తెలుసుకున్నారు. అంతకుముందు 1966 అక్టోబరు 28 వ తేదీన చైనా జరిపినఅణ్వాయుధ పరీక్ష తరువాత జాదవపూర్ ప్రాంతంలో పడిన వర్షపునీటిని బట్టి పరీక్షించగా ఒక లిటర్ నీటిలో వుండే రేడియో ధార్మిక మూలపదార్థాలు రెట్టింపు అయినట్టు తెలిసింది.

1966 డిస్మెంబరులో చైనా జరిపిన అణ్వాయుధ పరీక్ష ఫలితంగా ప్రమాదకరమైన రేడియో ధార్మిక దూళి భూగోళం అంతటా పడినట్టు పరిశీలనలు తెల్పుతున్నాయి. ఆ పరీక్ష జరిగిన ఒక నెలరోజుల తర్వాత జ్యూరెజ్‌నుంచి వెలువడే "వీస్నిక్" అనే పత్రిక, యుగోస్లావియా వాతావరణంలోని స్ట్రాంటియం-90 పాలు జాగాఎక్కువైందనిరాసింది, కెనడా వాతావరణములోని రేడియో ధార్మిక దూళి పాలుకూడా పదినుంచి వందరెట్లు పెరిగింది.

చైనా జరిపిన మామూలు అణుబాంబుల పరీక్షలే ప్రపంచ వాతావరణములోని రేడియో ధార్మిక దూళి పాలును అంత ఎక్కువలేనే ఇరవైఐదు పేల్చిన హైడ్రోజన్ బాంబు ఫలితాలు ఎలా వుంటాయో మనం వూహించుకోవచ్చు.

ధారుణ ఫలితాలు

గాలిలో జరుపబడే అణు పరీక్షల మూలంగా మానవులకు హానికరమైన రేడియో ధార్మికదూళి పడటమేగాక, ఆ పేలుడు జరిగినప్పుడు గామా కిరణాలనలజడేవి కూడా ఉత్పన్నమవుతాయి. యురేనియం బీజాణువులు గాలిలోకి ఎగిరి మేఘంగా ఏర్పడి ఆ మేఘాలు అకాశంలో పయనిస్తాయి. వర్షం కురిసినా, మంచు కురిసినా యీ మేఘంలోని రేడియో ధార్మిక దూళి వర్షపు నీటిలోనూ, మంచు రేకులలో కలసి భూమిమీద పడుతుంది మన భూగోళపు ఉపరితలంలో నాల్గింటమూడు వంతులు సముద్రమే వుండగనుక యీ దూళిలో ఎక్కువభాగం యీ నీటిలోనే కలిసి వుంటుంది. సముద్రంలో వుండే "జెట్ స్ట్రీమ్" ప్రవాహాలు యీ దూళిని ప్రపంచానికంతకీ వ్యాపింప జేస్తాయి. సముద్రంలో వుండే చేపలు పగడాలన్నీ ఆ దూళితో విషపూరితమవుతాయి. వాటిని మానవులు తింటారు గనుక మానవుల ఆరోగ్యాలకు హాని కలుగుతుంది. ఉదాహరణకు జపానులో ఒకసారి పట్టిన పెద్ద చేపల వంటనంత టినీ వాటలో స్ట్రాంటియం-90 అనే పదార్థం ఎక్కువగావున్న కారణంగా తినకుండా ధ్వంసం చేయవలసి వచ్చింది.

వ్యాధులు

రేడియో ధార్మికధూళి మూలంగా [illegible], లుకేమియా, సర్కోమాలాంటి ప్రమాదకరమైన వ్యాధులు సంభవిస్తాయి. శాస్త్రజ్ఞుల అంచనాల ప్రకారము భూమి మీద గనుక ఒక 100 మెగాటన్నుల అణుబాంబు పేల్చబడితే దానిఫలితంగా లక్షమందికి పైగా మానుకల రోగులు, లుకేమియా, మొదలైన ఘోర వ్యాధులు సంభవించవచ్చు. పది లక్షల మందికి పైగా ప్రజలలో శారీరిక మార్పులుసంభవించి తరువాతి తరాలకు కూడా అవి సంక్రమించవచ్చు. రేడియో యాక్టివిటీ అధికం కావడం మూలంగా మనుష్యుల జీవోత్పత్తి విధానంలో కూడా దుష్ఫలితాలుసంభవించి వికలాంగులు పుట్టవచ్చునని కూడా శాస్త్రజ్ఞులు రుజువు చేశారు.

అయితే చైనా నాయకులకు ఇవన్నీ తెలియవా? పూర్తిగా తెలుసు. తెలియదనడానికి ఎంత మాత్రం వీలు లేదు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమంటే మానవజాతి పరిణామక్రమంలో [illegible] తమ చేతనాన్ని చెలరేల్పిన మేధావులకుమల్లం. "[illegible] ప్రపంచ ప్రజలందరికీ [illegible] ఆందోళన [illegible] ఎలా [illegible] ఇప్పటి పిల్లలకు పిల్లలు పిల్లలు [illegible]

మానవత్వపు విలువలు

(శివ పేజీ తరువాయి)

గింటే తడవుగా తలవూపాపు-" అదోలా వుంది రఘు గొంతు.

"వదినతో చాదించి అవిడ మనస్సు నొప్పించటం నాకు నచ్చదు రఘూ. వదినను చూస్తూవుంటేనా అగ్నపాట్కు ఈ ప్రపంచంలో మరొకరు లేరేమోనని విస్తుంది"

"రఘు సిగరెట్ వెలిగించుకొని లేచాడు"

"భారతి"

"రవినిచూస్తే నీకేం అనిపిస్తుంది"

"మనస్సులో ఎలా వున్నా విరబూచినా పూవులా, ఎదుటివారి సంతోషంకోసం నవ్వుతూ నవ్విస్తూ వుంటానికి ప్రయత్నిస్తాడు"

"నవ్వుతూ నదీసముద్రంలో తోసేరకం"

"ఛా! అదేవిటండి!"

నీకేం తెలియదు నువ్వొట్టి అమాయకు రాలివి నిన్నటికి నిన్నజూడు నేనెంత నేపు అడిగినా చెప్పాడేకాదు. నువ్వొచ్చి ఏం రవీ అంటే నీ యిష్టం అన్నాడు. రవి నీవంక చూస్తూవుంటే అతనిలోజరుపన్నాలోని ఆనుమానాలకు జీవంపోస్తోంది. భారతి దూది నిప్పులో పడకపోయినా, నిప్పురవ్వే దూదిలో పడవచ్చుగా?! మనసయ్యేది దూదే" భారతి.

"ఏమిటండి మీ అర్థంలేని వూహాలు"

"నావి అర్థంలేని వూహాలు నాడివి విలువగల పలుకులు"

రవిని చూస్తూవుంటే నాలో చెప్పలేని మమత పుట్టుకు వస్తుంది. అతని అమాయకత నాలోని ప్రేమను రెచ్చకొడుతుంది, రవిని కన్నతల్లి తండ్రులు ఎవరండీ?

"ఎందుకూ!"

"తెలుసుకొని ఏం చేస్తావు!!"

అవున్లే వాడితో పోవటానికి వాణ్ని గురించి తుణ్ణంగా తెలుసుకోవటం ఎంతైనా అవసరం అందునా అన్ని విషయాలు నానోటిమీదుగా చెప్పించజూసే నీ సాహసం—

రవికి మీరు డబ్బుతో చదివించటానికి కారణం తెలుసు కొంచామను కున్నానే గాని, మీరు మరోలా భావిస్తారుమరోలేదు.

"తోటిమానవుడని సాయం చేశాను" అందుకుప్రతిగానా యెదుటనాభార్యతో సరడసాలాసాగాడు.

"మ్రాన్పడిపోయాను,"

"భారతి" ఖంగున ప్రతిధ్వనించింది గది.

"నీవు వాడితో మాట్లాడకూడదు"

"నేనేం పాపం చేసానంది మాట్లాడక పోవటానికి"

"నిగ్గులేకపోతేసరి. శాశికట్టినవాణ్ణి నేనొకణ్ణివున్నానని నన్నా లేకుండావాణ్ణి చూడగానే వళ్లు స్వాధినంతప్పుతుందా! అంతయిదిగా వాడితో చేలిపోతావు.

చాల్లేండి. "యింతేనా నన్నర్థంచేసుకుంది?"

"ఆ! యింతవరకూ అర్థంచేసుకోలేకపోయాను. యికముందు నీకర్థమయ్యేట్లు చేస్తాను"

హారిలోని ఆగ్రహం రానురాను శ్రుతిమించిపోతోంది.

పరిస్థితులు విషమించకుండా వుండటానికి మౌనాన్ని శరణన్నాను.

రవి నాలుగు రోజులు యింటికి రాలేదు.

వారిని కారణం అడిగి సాహసం నాలో లేకపోయింది.

ఐదవనాటి సాయంత్రం "వదినా వదినా" అంటూ యింట్లోకి వస్తున్నాడు రవి.

వినిపించనట్టుగానే వెళ్లి వెలిగిస్తూ వంటింట్లో కూర్చున్నాను.

"వదినా" వంటింటిగుమ్మంలోనే నిలబడ్డాడు.

అతని నిర్మల మనస్సు అంతస్వేచ్ఛగా నిలబడనించిందేమో అతన్ని భర్తపై శంకించబడ్డ స్త్రీకి మనశ్శాంతి ఎక్కడ?

నామీద అంత అపనమ్మకం కలుగటానికి కారణం నాప్రవర్తనా? నాపై వారి మన స్తత్వమా? ఏది ఏమైనా,తప్పు ఎవరిదైనా నిన్న అనుభవించేది నేనే కుమిలిపోయేది నేను నా సంసారమే. తొలిసారి నాలో స్వార్థం తలయెత్తింది సోదర ప్రేమను చవిచూస్తున్న రవిని పలుకరించకుండా గదిలోకి పోయాను

కనీసం అప్పుడైనా రవి నన్నర్థం చేసుకొని వుంటే కొంతలో కొంత మనశ్శాంతి దొరికేదినాకు.

నన్ను మనరించాడు రవి.

"వదినా."

"పలుకకపోతే నాలుగు రోజులుగా రాలేదని నామీద కోపం వచ్చిందా? ఈ దినుట్టి కనికరించమ్మా! తప్పు నాది కాదు. నాలుగు రోజుల క్రితం మా కాలేజీలో ఒకతనికి కారుప్రమాదంలో గాయాలు తగిలాయి. అతన్ని హాస్పిటల్లో చేర్చి ఆక్కడేవున్నాను. అతని బంధువులు వచ్చేదాకా నిన్ను చూడటానికి వీలులేకపోయింది. నేను మాత్రం నిన్ను చూడకుండా వుండగలనాచెప్పు? కాని తప్పలేదు." రవి తనకు తానే సంజాయిషీ చెప్పుకున్నాడు.

"వదినా"నీ మౌనం నాకర్థం కావటంలేదు. త్వరగా కారణంచెప్పు

వివరాలు అడక్కుండా వెళ్ళిపో. కొంచెం తలనొప్పిగావుంది. విశ్రాంతి కావాలి వెళ్ళిపో రవి చెళ్ళు తిరిగి రావటానికి ప్రయత్నించుకు దుఃఖం పెల్లుబికి వస్తుంది నాకు.

[illegible] నువ్వేడుస్తున్నావా?

నేనేం అపరాధం చేసాను ఓదిలలో ఆశజనించింది నిన్ను చూసిన తరువాతదే నిమ్మా నీ ప్రేమలో కన్నతల్లిమమతను రుచిచూసాను నిన్ను చూడకుండా నితో మాట్లాడకుండా యెలావుండగలను? యింతకంటే ఘోరం మరొకటి వుండదు.

అలాంటనటానికి నేనసలా పవ్వింది వదినా? నువ్వుచెప్పిన మాటలన్నీ గాలి కబుర్లేనా? "రవినీమాటల్లో యేదో ఆకర్షణ వుందయ్యా. నీతో మాట్లాడుతూ వుంటే సాలం సేలయదు. మా స్వంత అమ్మయిదు కూడా యింత దగ్గరగా వుండదు. మీ స్వంత తల్లిమ్మణ్ణి యిలాగే అనే దానివా? చెప్పు వదినా? చెప్పు? నేను వెళితే నీకు కలిగే లాభ మేమిటి? నీకు కలిగే మనశ్శాంతి ఎలాంటిది? చెప్పవదినా? నేనూ వింటాను. తరువాత అనందంగా వెళ్ళిపోతాను.

"రవి దయయుంచి వివరాలడగవద్దని ప్రార్థిస్తున్నాను".

వెళతాను వదినా నీకు మాట యిస్తున్నాను. నువ్వు చెప్పలేనేది ఏదైనా, వినగలిగి, స్థిరంగానిలబడగలిగే ధైర్యం నాకువుంది వదినా! నేనంత పిరికివాణ్ణి కాను. దయయుంచి చెప్పు.

"నువ్వు పిరికి వాడివి కాదయ్యా నువు గిరుడపె-నీలోని ధీరత్వం అలాగే వుండాలని నీ సోదరిగానే నేప్పుడూ భగవంతుణ్ణి ప్రార్థిస్తాను" దయయుంచి వెళ్ళిపో రవి.

"యింతవరకూ నేను గర్విస్తూ వుండే వాణ్ణి నా మాటకు అవును అనే వాళ్లు వున్నారని, యిప్పుడది అబ్బద్ధమని విస్తోంది".

"మాటకు విలువ యిచ్చే రోజులు కావయ్యా. మాటకు విలువ యిచ్చినా మనిషిమీద నమ్మకం వుండద్దూ"

"నమ్మకమా! నేనేం నమ్మకద్రోహం చేసాను"

"నీకుతెలిసి నువ్వు ద్రోహం తలపెట్టకపోవచ్చు. నిన్నుచూసిమరినొకరు వూహించుకోవచ్చుగా"

"వదినా ముక్కుకు సూటిగా చెప్పు"

ముక్కుకుసూటిగాపోతే బ్రద్దలయ్యే రోజులివి. యింతచెప్పినా అర్థం చేసుకోలేక పోతున్నావు. సంత అమాయకుడివి రవి. నా ప్రాధాన్యం, ఏ స్త్రీ తనకు తానుగా చెప్పకోలేనిది నేనెట్లా చెప్పేదయ్యా నువ్వేచెప్పు? భర్తచే శంకించబడ్డ స్త్రీకి మనశ్శాంతి ఎక్కడ లభిస్తుంది చెప్పు?

"వదినా" అంటూ వక్కసారి నన్ను పట్టుకు రుదివి వేసాడు.

అనుకోని ఈపరిణామానికి హడలిపోయాను.

"నామీద నమ్మకం లేదా?"

"పలుకవేం. నీకంత నమ్మకం లేకపోతే నాకంఠం నీకెంతో దూరంలేదు వదినా. నీయిష్టం. వక్కసారినీచేతులతో నాకంఠాన్ని నలిపి నాకుస్వేచ్ఛను ప్రసాదించు. నిన్నుచూస్తూ నీలోని ప్రేమతో కట్టుకున్న సౌధం కుప్పగా కూలిపోతే నేనెక్కడ వుండేది? నా అన్నవాళ్ళులేని ఈ ప్రపంచంలో నేను వంటరిగా యెలా జీవించేది? నాకు అంత ధైర్యంలేదు.

"నన్నెక్కడికి పొమ్మంటావో నువ్వే చెప్పు వదినా"

"నే చెబుతాను" గద్గదప్రతిధ్వనించింది రఘు మాటలకు రవి చేతులు పట్టు సడలినయి. భారతి శ్వాసపీల్చుకొనిలక్కడే కూలబడింది.

"మాకు నీగాలితగలని తోటుకోపో"

"రఘూ నీకెందుకంత కక్ష"

"నిన్ను పూర్తిగా నమ్మి మోసపోయినందుకు"

"మోసపోయావా! !"

"కాదు తొందరగా మేల్కొన్నాను కూడా. వదినమ్మాఅంటూదాని కొంగు పట్టుకు తిరిగి దాన్ని వల్లోవేసుకోటానికి ప్రయత్నించావు. ఎంత సాహసివిరా! దీపం మనకైనా నిప్పని గ్రహించలేక పోయాను. నరే జరిగింది అయిపోయింది యింక బయటకు నడు"

"చల్లలాంటి వదినమ్మ మీదనా నీ అనుమానం"

"ఏం వదినమ్మ ఆడదికాదా? నువ్వు మొగవాడివికావా? వికటంగా అన్నాడు రఘు.

"రఘ్-చల్లగాను, చక్క-అక్కగాను పడిన వదినగాను మరిది మరిదిగాను పున్నన్నాళ్ళూ వుంటాడు. వాళ్ళు చెడు చేసే సలహాలు రవిప్పనప్పుడు ఆడది-మగవాడు అన్న బేధం పర్వచేదే".

నా మనస్సు మార్చటానికి ప్రయత్నించు కోరిపట్టుల పాలుగాను. నా దృష్టిలో భారతి పవిత్ర స్త్రీ. రవి ఒక పురుషుడు. అంతే.

ఈ యింటికా? నడు బయటకు? రఘు వుగ్రుడై పోతున్నాడు.

పోతాను రఘూ! నీకు యింకా ప్రమేయిస్తాడం అంతభావ్యంకాదు. నా జీవితంలో చెలుగు ప్రసాదించిందని భావించాడేగాని మరొకరి మనస్సుకు గాయం తగులుతుందని వూహించలేకపోయాను.

రఘూ ఎన్నోకష్టాల్ని ఎదుర్కొన్నాను ఎన్నో చేదుదుర్దెబ్బలు తిన్నాను. ఈ విషయం నాలోనే సూటిగాచెప్పి వుండాల్సింది, వదినమ్మది అసలే మన్నిత్తమైన మనస్సు ఎంతబాధపడుతుందో వూహించలేకపోయాను, యిచ్చేళ్ళ నేను నాలో నా దగ్గరి అంతదనుకు లేకపోయింది! ఒకనాడు నాపుంటి కోసం నన్ను ఆసించావు తినాడు నీ సుఖంకోసం అర్థాపించాల్సింది అకారణేని ద్రవంలాంటిది మనస్సు నువ్వే దృష్టితో చూస్తే అదే రూపం కనిపిస్తుంది.

రవి నీతిబోధలు తరువాత నడువయటకు అంటూ రవి మెడమీద చెయ్యివేసి బయటకు తోసాడు. అప్పుడు రవి గుమ్మం బాటి బయటపడ్డాడు. ముఖానికి గాయం తగిలింది.

"భర్తచే పరిహసింపబడిన స్త్రీ ఆర్తధ్యానం అర్థంచేసుకోలేకపోయాను నేలను"

ఆఖరి సారిగా నావంక జాలిగా చూసి అమాయకపు చూపులు- "యింకనా వదినా" అన్నట్టున్నాయి" రవి వెళ్ళిపోయాడు. ఎక్కడికి వెళ్ళాడో తెలియదు. నువ్వుచెప్పు వదినా "రవి నాకు అవుతాడు?"

నా సంసారం చల్లగా వుండాలంటే రవి నాకొడుకు.

తమ్ముడులాంటివాడు రవి, అమాయకుడు నాకేం అవుతాడు చెప్పు చెప్పు

"రవి నాకొడుకవుతాడు"

మిట్టపల్లాలు

న్నయ్యా" అంది కాళ్ళను పెనవేస్తూ వసంత. 'ఎవరతను" అన్నాడు మధు అప్రయత్నంగా.

"మెడికల్ స్టూడెంటు. నా క్లాస్ మేట్. కాని వారి తలితండ్రులు వద్దన్నారని నన్నుదూరం చేశాడు, కాని నన్నుమాత్రం తన కామానికి బలి తీసుకున్నాడు" అంది వగర్చుతూ.

అతని ఆనంద సాగాలన్ని కూలిపోగా కోపం ముంచుకు వచ్చింది. "అ ఘోరించలేక పోయావు. తల్లి తండ్రి లేని నిన్ను పెంచి పెద్దజేసి పెద్దచదువులు చదివించి తల్లిగా తండ్రిగా నిన్ను పెంచిపెందుకీరోజు నన్ను నలుగురిలో నవ్వులపాలు చేయదలచావు. జరిగింది మరచిపో పద పందిట్లోకి" అన్నాడు ఎదో నిశ్చయించుకొని.

"వద్దన్నయ్యా. స్త్రీ ఒక్కసారిచే మనసివ్వగలుగుతుంది, కాని మమత లొకచోట, మనుగడ లొకచోట పొసగవు పతివిహీనమైన నేను పవిత్ర వివాహబంధానికి లగను...జీవితాంతం కల్మషరహితంగా జీవితాన్ని అతనితో గడపలేను, నన్ను క్షమించు" అందామె. అతని ఆవేశం అవధులు దాటింది. "అలాగా నీకు నాపై అభిమానం, ప్రేమ ఏవీలేవా? నలుగురిలోనే తలదుకు తిరగ్గలనా, నాప్రతిష్ట, గౌరవం పడవాలి? ప్రేలుతో చూపే జీవితానికి నేను. ఎదురీదలేను, నిన్ను గారాబంగా పెంచి నిన్ను నాచేతులారా నాశనం చేశానమ్మా. నాకు శిక్షకావాలితప్పదు" అంటూ బర బరా ప్రక్కగదిలోకెళ్ళి రన రివల్వార్ అందుకొని కణతకు గురి పెట్టుకున్నాడు. అంతలోనే చిన్న చెల్లెలైన శారద అతడిచేతిని దూరంగా విదిలించింది. కాని అప్పటికే ట్రిగ్గర్ నొక్క బడడంచేత, అన్నయ్య ఏం అమాయిత్యం తలపెడతాడనే కంగారుగా పరిగెత్తుకు వస్తున్న వసంత గుండెల్లో బుల్లెట్ దూరింది. "అమ్మా వసంతా"అంటూ ఆమెను చేరుకున్నాడు మధుబాబు—కాని ఏమీ చేయ లేక పోయాడు.

కటకటాల మధ్య కరుడు కట్టిన కన్నీళ్ళతో పాలిపోయిన ముఖం. ఆ స్త్రీ ఆగమనంతో కొంత ఆనంద రేఖల్ని కూర్చుకోగలిగింది.

"బాగున్నావా? కమలా" అడిగాడు మధు ఆతృతగా.

"అబాగానే ఉన్నాను"అందామె నా చెల్లి ఎలా ఉంది?"

"ఆ విషయం చెప్పడానికేనేనిక్కడికి వచ్చాను."

"ఏం జరిగింది కమలా" అన్నాడు తను కంగారుగా.

"కాని మీరు విని బాధ పడకూడదేమో" నసుగుతూ అంది.

"నిండా మునిగిన నాకు చలిమిటి కమలా? జీవితంలో చిన్నప్పటి నుండి దుఃఖం తోనే పెరిగాను? అదంతా ఎందుకులే? ఇంతకూ శారదెలా ఉంది?"

"ఆమె ఈ ఉళ్ళో లేదు! ఎక్కడికెళ్ళిందో తెలియదు"

"హుం!" బాధగా మూల్గాడతను. ఇద్దరి మధ్య నిశ్శబ్దం తాండవించింది కొంత సేపు

"సైమ్ హోగయా మేమ్‌సాబ్ బాహర్ చలో" అన్న కైలు కాపలా దారు హెచ్చరికతో ఈలోకాని కొచ్చారిద్దరు.

"కమలా! జీవితంలో నా కందటు దూరమయ్యారు కాదు నేనే పోగొట్టుకున్నాను: అసమర్థుణ్ణి, కమలా నాకోసాయం చేయగలవా? నీవు మాత్రం నన్ను విడిచి వెళ్ళకు కమలా! నీవు కూడా లేకపోతే ఇక నా జీవితాన్ని పరిసమాప్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఏం? కమలా మాట్లాడవు, నన్ను నీవు కూడా దూరం రాస్తావా? స్నేహితురాలవైనా, బందువైనా నీవే. అలా వస్తూ పోతూ ఉండు, అంతే చాలు కమలా! అంతే చాలు" ఇక అక్కమ్మల్లో కన్నీళ్ళు కూడా కరువయ్యాయి. అమాయకంగా ఆమె కన్నుల్లోకి చూడసాగాడు.

"మధు! అలా దూరపుచూపుచూడకు ఎప్పుడు నీదాన్నే మధూ! నన్ను నీవు సహాయం కోరడంకాదు ఆజ్ఞాపించు? నీ సూచనలిచ్చి, నా జీవితాలం ఉండాలని కోరుతున్నాను" అంది కమల.

"కమలా! యప్పుడం చాలిపోయిన తరువాత నీవు ఏమఖం నాతో ఆశించగలవు. ఇంకా తొమ్మిది సంవత్సరాలు కమలా! నీవు నాకోసం త్యాగంచేయకు ఒక మంచివాణ్ణి చూసి పెళ్ళాడు. కాని నాకోసం నీ జీవితాన్ని బలిదేయకుకైవేదే చకోరులా మారకు" అన్నాడా వేదనగా మధు.

"ఆలస్యంగా వచ్చే ఆ తొలిదినుకే ఆనందిస్తుంది మధు స్త్రీకి తాళి, పెళ్ళి, ఇవి అన్నీ సంప్రదాయాలు మాత్రమే కాని స్త్రీ ఒకరిని ప్రేమించినప్పుడే నిజమైన పెళ్ళి జరుగుతుంది. ఒకవేళ నాతో మీ పెళ్ళి జరిగిన తరువాత బలాపిడుగుపడ్డా నేవారా? అనవసరంగా ఇలా ఆవేదనతో అలమటించకండి విశ్రాంతి తీసుకోండి నా పేను పెళ్ళిరాసా" అంటూ వస్తున్న కన్నీళ్ళనాపుతూ తనువిశ్రమించే మధుతో"మీస్నేహం తనువిశ్రమించే నే, నమ్మకంతో చిరునవ్వుతో మధువుదిక్కి తెచ్చిపెట్టుకొని మాటికి మాటికి పెక్కిజూస్తూ భారంగా బయటకు అడుగులువేస్తూ అతనికిదూరమైనా మనసుమరువలేదు. "అమాయకురాలు" అని మధు ఒకటికి నేలపై చతికిలపడ్డాడు.

* * *

"బ్రహ్మదేవుడు బంజరులోని పిడుగు పిడుగుల చేయుడింది కాని గుర్తుగా తన పిల్లలు లేవని విచారించింది. కమల పశోయంతో పొట్టపోసుకుంటూ, నా శారద దొరికిన తరువాత నేనుదీపం గంలోచేరి, దాని పెళ్ళిచేసి నేను హాయిగా చేసుకోవాలి అనే కోర్కెతో ఊరూళ్ళు తిరిగాను. కాని విధివశాత్తు ఒకసారి మహాబలిపురంలో కలిసింది నా చెల్లెలు హనీమూన్ సంతోషంలోనున్న మిమ్మల్ని కలిసి బాధ పెట్టడము మంచిది కాదనుకున్నాను" అన్నాడు మధు.

"కాని ఇలా దొంగదార్లో రావలసిన అగత్యం" అంటూ అర్థోక్తిగా ప్రశ్నించాడు ప్రసాద్ ఎందుకో అతను మానసికంగా బాధపడుతున్నాడు. "ప్రసాదీ బాబు మీరు పేరుమోసిన డాక్టర్. సంఘంలో గౌరవంగా బ్రతుకుతున్న వారు. నేను అత్మహత్యకు పాల్పడ్డా.అది హత్యకు దారితీసి 10 ఏళ్ళ జైలు జీవితము గడపిన ఖైదీని. హంతకుడని

సి. వేణుచంద్రముఖి

నన్ను సంఘం పమర్థిస్తుంది. అలాంటప్పుడు, మీ మానగౌరవాలకు భంగము కలుగుతుందేమోననే ఆలోచనతో ప్రాణంపోయినా విషయం చెప్పాద్దని ప్రమాణం చేయించాను. అదికాక నేను మీకు పరిచయమయిన తరువాత శారదను మీరు ఓ ఖైదీ చెల్లెలుగా చిన్న చూపూ చూస్తారేమో అన్న సంకుచిత భావంతో నేనిలా దొంగగా చెల్లెని కలుసు కుంటున్నాను. కాని, శారద జీవితం ఇలా అవమానాలతో అనుమానాలతో గడపడం, ఆమె దాంపత్య జీవితం నావల్లనే చెడుతుందని ముందాలోచలేక పోయినందుకు విచారిస్తున్నాను. పెద్దదాన్ని చేతులారా చంపి దీన్నిలా మనోవ్యధకు గురిచేసి... నా విధి లిఖితం. నిజం గ్రహించాడు కనుక శారదకు ఇక భయం

ఎడింబరో ఉత్సవానికి భారతీయ చిత్రాలు

నేడు ప్రారంభమయ్యే ఎడింబరో ఉత్సవ లో 38 దేశాలనుంచి వచ్చే 250 చిత్రాలను చూపిస్తారు. ఉత్సవం మూడు వారాలు జరుగుతుంది. మొదటి రెండువారాలూ ఫిలిమ్ ప్రదర్శనలు జరుగుతాయి. ఆరు దేశాలనుంచి వచ్చే నిర్మాణాత్మక ఫిలిమ్‌లను ఒకవారం రోజులు చూపిస్తారు.

ఉత్సవంలో చూపించే భారతీయ ఫిలిమ్‌లు చుట్టి. రెయిన్, పైన్, కైట్ ఫైట్, ది కాలాజ్ ఆఫ్ ఎవరెస్ట్ తదితర డాక్యుమెంటరీలు.

ఉత్సవంలో చూపించే ఫిలిమ్‌లన్నింటికీ యోగ్యతా పత్రాలు అభిస్తవి. ఉత్తమ చిత్రాలుగా నిర్ణయించే 20 ఫిలిమ్‌లకు డిప్లమా ఆఫ్ మెరిట్ అభిస్తుంది.

స్వాతంత్ర్య పోరాటంపై డాక్యుమెంటరీ ప్రదర్శన

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్థానిక క్షేత్ర ప్రచారశాఖ, ఫిలిమ్స్ డివిజన్ కలిసి ఫ్రాజా టాకీస్‌లో డాక్యుమెంటరీ చిత్రాల ప్రదర్శనం ఏర్పాటు చేశారు.

ఈ ప్రదర్శనానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా వచ్చారు. క్షేత్ర ప్రచారం శాఖాధికారి శ్రీ రామగోపాలరావు అతిథులకు స్వాగతం చెప్పారు. అనంతరం స్వాతంత్ర్యపోరాటానికి సంబంధించిన ఘట్టాలతో కూర్చిన రెండు డాక్యుమెంటరీలు, రెండు దశాబ్దాలు అనే డాక్యుమెంటరీ కొత్త వార్తాచిత్రం చూపారు. పైనా ధరా క్రమణ సమయంలో దేశరక్షణ కృషిలో భాగంగా మహారాష్ట్ర స్టూడియో ద్వారా చలన చిత్ర నిర్మాతల రక్షణ కమిటీ నిర్మించి విడుదలచేసిన "వతన్ కీ ఆబ్రూ ఖతరే మే హై" అన్న ప్రబోధాత్మక చిత్రంతో ప్రదర్శనాన్ని ప్రారంభించి, ఆరే కమిటీ నిర్మించిన మరో చిత్రం "హమ్ సబ్ హైం"తో ప్రదర్శనాన్ని ముగించారు.

స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించి నిర్మించిన చలనచిత్రాల సహాయంతో నిర్మించిన చలనచిత్రం స్వాతంత్ర్య పోరాటంలో ప్రధాన ఘట్టాలను చూపుతున్నది. వ్యాపారులుగా వచ్చిన ఇంగ్లీషు వారు క్రమ ఆయుధ శక్తితో ఏ విధంగా ఈ దేశంలో సామ్రాజ్యాన్ని స్థాపించినదీ వివరిస్తుంది. ఆ తర్వాత స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటం, గాంధీజీ ఉద్యమాన్ని చేపట్టడం. అఖిల భారత జాతీయ కమిటీ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని కోరడం, క్విట్ ఇండియా ఉద్యమం, ద్విజాతి ప్రపంచయుద్ధం, యుద్ధానంతరం బ్రిటన్‌లో లేబర్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం, భారతదేశానికి స్వాతంత్ర్య ప్రదానం, గవర్నర్ జనరల్‌గా రాజాజీ అధికారస్వీకారం, రాజ్యాంగ రచన, తొలిరాష్ట్రపతిగా రాజేంద్రప్రసాద్ పదవీస్వీకారం మొదలగు దృశ్యాలను పాత న్యూస్ రీళ్ళలో నుంచి వీరికూర్చి చరిత్రను పునర్నిర్మించారు.

దేశం స్వతంత్రమై రెండు దశాబ్దాలు గడిచినందున ఈ సందర్భంలో రెండు దశాబ్దాలు అనే పేరుతో ఒక ప్రత్యేక డాక్యుమెంటరీని నిర్మించి విడుదల చేశారు. ఈ డాక్యుమెంటరీలో దేశం స్వతంత్రమైన తర్వాత సాధించిన అభివృద్ధిని, వైఫల్యాలను నిష్పాక్షికంగా చూపారు.

రివర్స్ దినోత్సవంనాడు ఢిల్లీలో రాష్ట్రపతి సైనిక వందనాన్ని స్వీకరించే దృశ్యాలు కల డాక్యుమెంటరీకూడా ప్రదర్శించారు.

టోక్యో చిత్రోత్సవానికి "వర్షాలు" చిత్రం

పూనాలోని ఫిలిమ్ ఇనిస్టిట్యూట్ నిర్మించిన "వర్షాలు" అనే డాక్యుమెంటరీ చిత్రాన్ని టోక్యో చలనచిత్రోత్సవాలకు పంపుతున్నారు.

"రామరాజ్య" సిద్ధం

విజయభట్ రెండేళ్ల కష్టపడి భారీ యెత్తున నిర్మించిన "రామరాజ్య" చిత్రం పద్మశ్రీ వసంత్ దేశాయ్ సంగీతాన్ని సమకూర్చడంతో పూర్తయినది. జార్జ్ 31వ తేదీనుండి ఆగస్టు 10వ తేదీ వరకు 147 మంది సంగీత కారులతో వసంత్ దేశాయ్ ఈ చిత్రానికి చక్కని సేపథ్య సంగీతాన్ని రచించారు.

ఇప్పుడు దర్శకుడు విజయ్‌భట్, ఎడిటర్ ప్రకాశ్ దేవ్ చిత్రానికి తుది మెరుగులు దిద్దుతున్నారు.

* * *

ఢిల్లీ ఫిలిమ్‌క్రిటిక్స్ అసోసియేషన్

ఢిల్లీ ఫిలిమ్ క్రిటిక్స్ అసోసియేషన్ 1967-68 సంవత్సరానికి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

అధ్యక్షుడుగా కె.డి. సింగ్ (ప్రైమ్స్ ఆఫ్ ఇండియా) ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎమ్.ఎల్. పరాశర్ (సినీ హెరాల్డ్) కార్యదర్శిగా బచన్‌శ్రీవత్స (రాధిక) కోశాధికారిగా నరేంద్రకుమార్ (ఫిల్మ్ దునియా) స్థానీయ సంఘం సభ్యులుగా శ్రీ రాజ్ కేసరి (చిత్ర లేఖ) డి.వి. చక్రి (పిక్చర్ పరేడ్) కరుణశంకర్ ఎన్నికైనారు.

చిత్రభూమి

కొత్త ఆశలను కల్పిస్తూ "చక్రవర్తిచిత్ర" అవతరణ

ఆర్థిక ఫలితాల గురించి ఏమాత్రం ఆలోచన లేకుండా కేవలం కళాపోషణ కోసమే చలనచిత్రాలు నిర్మించాలన్న సదాశయంతో అక్కినేని, అదుర్తి కలసి స్థాపించిన "చక్రవర్తి చిత్ర" సంస్థకు స్వాతంత్ర్య దినోత్సవంనాడు హైదరాబాద్‌లోని శ్రీ సారథి స్టూడియోలో ప్రారంభోత్సవం జరిగినది.

సాధారణంగా చలన చిత్ర సంబంధమైన సమావేశాలకు జనం ఎక్కువ సంఖ్యలోనే వచ్చినప్పటికీ ఈ సంస్థ ప్రారంభోత్సవ సభకు హాజరైనవారి సంఖ్యాబాహుళ్యాన్ని బట్టి చూస్తే ఇలాంటి ప్రయత్నంవల్ల జనానికి ఎంత ఆసక్తి ఉన్నదో తెలుస్తుంది.

ఆనాటి సభలో కవి డాక్టర్ సి. నారాయణరెడ్డి అన్నట్టు పరిశ్రమగా మారిన చలనచిత్రరంగాన్ని కళగా మార్చడానికి ఈసంస్థ దోహదంచేస్తుంది. అంటే తెలుగులో ఇదివరకు ఉత్తమ కళా విలువలుకల చిత్రాలను ఎవ్వరూ నిర్మించలేదా? ఇంత ప్రచారాడంబరంతో చక్రవర్తిసంస్థ ఏర్పడటం అవసరమా అన్న ప్రశ్న రావచ్చు. మొదటి ప్రశ్నకు సమాధానం ఆనాటి సభలో అదుర్తి స్వయంగా ఇచ్చారు. కళాదృష్టిలో చూచినప్పుడు ఉత్తమమైన వని చెప్పదగిన చిత్రాలు తెలుగులో ఎన్నో వచ్చాయి. తెలుగులో చలనచిత్ర నిర్మాణం ప్రారంభదశలో నిర్మాతలకు వ్యాపారదృష్టికన్న కళాదృష్టే ఎక్కువ ఉన్నది. రామరామ కళాదృష్టిపోయి, వ్యాపార ధోరణులు హెచ్చాయి. చిత్ర నిర్మాణ వ్యయం పెరిగినది. డబ్బు, నేరు ప్రతిష్ఠల సంపాదనకు ఇది సులభ మార్గమన్న గ్లామర్ ఏర్పడినది. బాక్సాఫీసు భాగ్యశాలులుగాపొందాయి. విలువలు మారిపోయాయి. వ్యాపార కళ అనే కొత్తపేరు ప్రచారంలోకి వచ్చినది. ప్రేక్షకుల అభిరుచులకుతగ్గచిత్రాలు నిర్మిస్తున్నామనే వాదం ప్రారంభమైనదే నిర్మాతలకు సినిమాజంపట్ల బాధ్యత లేదా అని ఎవరైనా ప్రశ్నిస్తే లక్షలు వెచ్చించి చిత్రం నిర్మించే వ్యక్తి ప్రమాదకరమైన ప్రయోగాలుచేయడానికిసాహసింపజాలడన్నారు. ఇక ఈ పరిస్థితినుండి విముక్తి లేదని కొందరు నిరాశకూడా చెందారు. అయినా ఈ రంగంలోకూడా అభిరుచికల నిర్మాతలు కొందరు మంచి చిత్రాలు అందివ్వక పోలేదు.

అదుర్తి సుబ్బారావే చెప్పారు. ఆయన మిత్రులు కొందరు "చక్రవర్తి చిత్ర" గురించి వినగానే అయితే ఇంత కాలం మీరు నిర్మించినవన్నీ చెత్తచిత్రాలేనా అని అడిగారట. నిజానికి అది అడుగవలసిన ప్రశ్నకాదు. ప్రయోగాత్మక చిత్రాలు రావాలనగానే వచ్చినవన్నీ చెత్త చిత్రాలా అని ప్రశ్నించడం సరికాదు. ఇప్పుడు వస్తున్న చిత్రాలలో అధిక భాగంపట్ల ఎవరికీ సంతృప్తిలేదన్నది నిర్వివాదమైన విషయం. మరి నిర్మాతలు అలాటి చిత్రాలేతీస్తున్నారు. జనం వాటినే చూస్తున్నారు. గత్యంతరం లేదు. ఇదో విషవలయం. ఎక్కడో ఒకచోట దీన్ని ఛేదించడం అవసరం.

అదేదో పెద్ద ఉద్యమం రూపంలో జరగడం అవసరమే. అప్పుడే నలుగురి దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ పనిని "చక్రవర్తి చిత్ర" చేపట్టినది.

అయితే ఈ ప్రయత్నం పరిశ్రమలో ఇతరత్రా కొందరి విమర్శలకు గురికావడం సహజమే. ఈ విమర్శలు సంస్థ స్థాపకులకు సవాలువంటివి. అందుచేతనే వారి కృషి ఫలించడానికి వారికి పరోక్షంగా తోడ్పడతాయి. మరి ఈ సంస్థ స్థాపనకు ముందు, తర్వాత జరుగుతున్న ప్రచారాడంబరం అవసరమా అంటే ఈ ప్రచారంవల్ల నష్టమేమైనా ఉంటే అది అక్కినేనికి, అదుర్తికే తప్ప మరొకరికి కాదు. ఈ ప్రచారం వల్ల వారిపై బాధ్యత పెరుగుతుంది. అక్కినేని చాలా సభలలో ఈ మాట అంటూ ఉంటారు. అంటే దీని బరువు బాధ్యతలు ఆయనకు తెలుసు. తెలిసిప్రచారం చేస్తున్నారంటే, ఆశలు పెంచుతున్నారంటే తగిన ప్రతిఫలమివ్వడానికి వారు సిద్ధపడే ఉండాలి.

ప్రారంభోత్సవసభలో మంత్రి చెన్నారెడ్డి "చక్రవర్తిచిత్ర" తెలుగు చలనచిత్రరంగంలో కొత్తయుగాన్ని ప్రారంభించాలని ఆశాంక్ష ప్రకటించారు. పట్టుదలతో కృషిచేస్తే ఏఉద్యమమైనా విఫలం కావలసినపనిలేదు. గత చరిత్రచూస్తే అక్కినేనికి, అదుర్తికి పట్టుదల కొరవడలేదని స్పష్టమవుతుంది. అందుకే "చక్రవర్తి చిత్ర" అవతరణ హర్షించదగిన విషయం.

—జి. యస్. వి.

బొంబాయి నిర్మాత తెలుగు చిత్రంలో ఎన్. టి. రామారావు

హిందీ చలనచిత్ర నిర్మాత తారాచంద్ బార్జాత్యా బెంగాలీ చిత్రం "జీవన్మృత్యు" ఆధారంగా హిందీతో పాటు తెలుగు తమిళ భాషలలోకూడా చిత్రాలు నిర్మిస్తున్నారు.

తెలుగు చిత్రానికి హీరోగా ఎన్.టి. రామారావును నియమించుకున్నారు. ఈ చిత్రాన్ని రంగులలో నిర్మించడం ఒక విశేషం. రాజశ్రీ పిక్చర్స్ బేనర్ క్రింద దీన్ని నిర్మిస్తున్నారు.

రామారావు "జీవన్మృత్యు" బెంగాలీ చిత్రాన్ని చూచి, బార్జాత్యాదానికి ఇంకా మెరుగులు దిద్దుతున్నారని తెలుసుకుని తన కళ నైపుణిని ప్రదర్శించడానికి ఈ అవకాశం లభించినందుకు హర్షాన్ని ప్రకటించారు.

బార్జాత్యా ఇప్పుడు మూడు భాషల చిత్రాలకు నటీనటులను, సాంకేతిక నిపుణులను నియమించడంలో నిమగ్నమై ఉన్నారు. వీలైనంతవరకు అందరూ అగ్రశ్రేణి వారినే నియమించుకోవాలని బార్జాత్యా నిర్ణయించారు. ఒక ప్రముఖ దక్షిణాది దర్శకునికి తమిళ, తెలుగు చిత్రాలు రెండింటి దర్శకత్వ బాధ్యతలు అప్పగిస్తారు.

* * *

నగరంలో సినీ విమర్శక సంఘం స్థాపన

నగరంలో "ఆంధ్రప్రదేశ్ సినీ విమర్శక సంఘం" అన్న పేరుతో ఎగువసభ సభ్యుడు శ్రీ బసేని లింగయ్య అధ్యక్షుడుగా ఒక సంఘంస్థాపితమైనది. డా॥ కె. సత్యనారాయణ, శ్రీమతి సుమతి కేశవ్ ఉపాధ్యక్షులు. బి. కిషన్ ప్రధాన కార్యదర్శి, కె. రాధాకృష్ణారావు, శ్రీమతి లలితాశుక్ల సంయుక్త కార్యదర్శులు, కె. వెంకటేశ్వరరావు కోశాధికారి.

వీరు యేటేటా ఉత్తమ చిత్రాలకు బహుమతులు ఇవ్వాలని కూడా సంకల్పించారు.

ఏడు భాషలలో బార్జాత్యా నిర్మిస్తున్న చిత్రం

హిందీనిర్మాత తారాచంద్ బార్జాత్యా హిందీ, తెలుగు, తమిళ, మళయాళ, బెంగాలీ, ఒరియా, అసామీస్ భాషలలో ఒకచిత్రాన్ని నిర్మిస్తున్నారు. హిందీలో ఈ చిత్రం పేరు "తక్దీర్."

ఈ చిత్రాలన్నిటినీ దీపావళి నాడు సకాలంలో విడుదల చేయాలని బార్జాత్యా సంకల్పం.

హిందీచిత్ర నిర్మాణం పూర్తయి ఇప్పుడు ఎడిటింగ్ జరుగుతున్నది ఈ ఏడు చిత్రాలను దీపావళికి విడుదల చేయాలని బార్జాత్యా సంకల్పించారు.

తమిళ, తెలుగు, మళయాళం చిత్రాల నిర్మాణాన్ని ఆగస్టు 11వ తేదీనాడు మద్రాసులో పాటల రికార్డింగ్‌తో ప్రారంభించారు.

లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత దర్శకత్వంలోదక్షిణాదిసంగీతదర్శకుడు జి. కె. వెంకటేశ్ దక్షిణాది భాషల పాటల రికార్డింగ్‌ను పర్యవేక్షించారు. ఆనాటి పాటల రికార్డింగ్‌లో టి. ఎమ్. సౌందరరాజన్, పి. సుశీల, పి. బి. శ్రీనివాస్, ఎస్. జానకి తదితరులు పాల్గొన్నారు, వాలి, శ్రీశ్రీ, వాయలార్ రామవర్మ తమిళ, తెలుగు మళయాళ భాషలలో పాటలు వ్రాశారు.

ఒకే చిత్రం ఈ విధంగా ఇన్ని భాషలలో నిర్మింపబడటమన్నది పరిశ్రమలో ఇదివరకు జరగలేదు.

* * *

గుంటూరు ఫిలిమ్ క్లబ్ ప్రారంభోత్సవం

గుంటూరు ఫిలిం ఫ్యాన్స్ అసోసియేషన్ వారి ఒరిజినల్ క్లబ్ ఈనెల 13వ తేదీన ప్రారంభించబడినది. జిల్లా సినిమాటోగ్రఫీ శాఖాధికారి శ్రీ యస్. గోపాలకృష్ణమూర్తి సినిమా ప్రేక్షకుల సంఘాలు బలపడితే సినిమాను బాగుపరిచే బాధ్యత చలనచిత్ర సంఘాలలో సభ్యత్వం పొందగల అవకాశం ఉన్నదని అన్నారు. చలన చిత్రరంగం అభివృద్ధికి రంగలదని అన్నారు. విదేశాలలో చిత్రాలు ఎక్కువ విజ్ఞానవృద్ధికి, కళాపోషణకు తోడ్పడుతున్నవని తీసారు. చిత్రాలకు ప్రాధాన్యత ఇవ్వకపోతే అయినప్పటికీ భారతీయ చలనచిత్రాలు ఎక్కువగా అవాస్తవిక కథ, సన్నివేశాలు కలిగి మనుషుల జీవితం, మానవునికి నిత్యజీవితానికి సంబంధం లేనివిగా ఉంటున్నాయని విచారాన్ని వ్యక్తపరిచారు. గుంటూరు ఫిలిం ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రశంసనీయ ప్రజలు, ప్రభుత్వ అధికారులు అన్నివిధాల ప్రోత్సహించాలని కోరారు.

సభకు అధ్యక్షులు జె.వి.యస్. రామారావు సభాధ్యక్షత వహించారు. శ్రీ గుండు కృష్ణమూర్తి అతిథులకు స్వాగతం చెప్పగా సీతి సోలా చిత్ర ప్రదర్శనలు ఏర్పాటుచేస్తున్నామని. అంతేగాక ప్రజల ప్రోత్సాహంతో స్థానిక కళాకారుల ఉపన్యాసాలు కచ్చేరీలు. పోటీలు ఏర్పరచి ప్రోత్సహించ సంకల్పించినట్లు అన్నారు. కార్యదర్శి శ్రీ యం. యల్. నరసింహారావు సందర్శకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కె. కోటేశ్వరరావు వారి పాట్స్ ఇన్ హాలండ్, కతర చిత్రాలను ప్రదర్శించారు.

సినిమా డైరీ

నటరాజ్	—	నిండుమనసులు
కమల్	—	నిండుమనసులు
కాశేశ్వరి	—	మరపురాని కథ
నాగార్	—	కాల చక్రం
ప్రభాత్	—	మరపురాని కథ
అలంకార్	—	వసంతసేన
వసంత్	—	వసంతసేన
దీపక్	—	ధనమే ప్రపంచలీల
ప్యారడైజ్	—	జస్ట్ యాడ్ కిసీ ఆతిథి
ఆశా	—	మహాభారత
సవరింగ్	—	జస్ట్ యాడ్ కిసీ ఆతిథి
రాయల్	—	గుణసుందరి
లిబర్టీ	—	ప్రేమ ఇప్పుడు బోర్ అర్డర్స్ టు కిల్
మినర్వా	—	ది సైలెంట్ హజ్బెండ్ టు హెల్
మనోహర్	—	లవ్ అండ్ మర్డర్
అశోక్	—	హిమాలయ గోడ్ వే
అంజలి	—	కాల చక్రం
అజంతా	—	హిమాలయ గోడ్ వే
అమరుడ్	—	కిసీ కిసీ కిల్ కిల్
ప్యాలెస్	—	ది స్పాయి హజ్బెండ్ టు హెల్
భూజా	—	వెంగడ్ ఖాన్
ఎంబసీ	—	బ్లైండ్ ఫోల్డ్
టివోలి	—	బ్యాచిలర్ ఆఫ్ ది ఇయర్
డ్రీమ్‌ల్యాండ్	—	ది గ్లోరీ జైన్
లిల్లీ హాల్	—	లాలెన్స్ ఆఫ్ అరేబియా
చిత్రాంజలి	—	ధనమే ప్రపంచ లీల

మిట్టు పల్లాలు

(శివ వేణు తమ్మయి)

అక్కయ్యగారు మెడికల్ కాలేజీలో ప్రవేశించాక్కడు కాళ్ళాడుతానని బాధపడేవి. ఆమె కలాని. ఎలిగొన్న తరువాత కాలకాశాను. పర్యవసానంగా కాకపోయినా పరోక్షంగా నేను ఆమె హత్యకు కారణమైనే! మీ అన్నయ్య నిర్దోషి. కానీ సంఘం అతనికి శిక్ష పడింది. నేనుదోషి కాని నన్నే సంఘము కక్ష విధించింది. కాని నాకుశిక్షకావాలి! కాని ఎంచేనేదిగబాన్! నీ చెప్పిడు చేయెత్తి నమస్కారం కూడా చేయలేను. కాని తాతగారిని నిన్ను ఒక్క కోర్కె కోరుతున్నాను నన్ను క్షమించి, నా శాపదనాకు ప్రసాదించు అంటూ అలాగే నుపాతపడ్డాడు.

కల్యాణి చక్రవర్తి ఆతని కోర్కెలు మన్నించినట్టు, పూజా మందిరం ముందు అనందకరమైన. ఆహ్లాదకరమైన మంటారావం ప్రసాద్ కళ్ళల్లో ఆనందకేళిలన్నీ చెప్పినాయి. మిట్టు సంతోషముతో కమలను కౌగిలిలో తీసుకున్నాడు.

ప్రేక్షక వాణి

సినిమా పాటల దుస్థితి

ఆర్యా!

నేటి సినిమా చిత్రాలలో కథలు సరిగ్గా లేకుండా కథకు తగ్గట్టు మాటలు లేకుండా చిత్రపరిశ్రమ మంతో దిగజారిపోతుంది. దాంతోపాటు పాటలుమరింత అధ్వాన్నంగా తయారవుతున్నాయి. పాటలు కథకు అనుగుణంగా, పరిస్థితిని సూచించకుండా అల్లిలంగా ఉంటున్నాయి. దాంతో పాటలు వినలేక చస్కుకుండా ఉంది. ఇదివరకు చిత్రాలలో ఉత్తమమైన పాటలతోగూడి శ్రావ్యమైన సంగీతాన్ని గూడిఉన్నాయి ముఖ్యంగా "రక్త సంబంధం" "పెళ్లికానుక" "అమరశిల్పి జక్కన్న" "నర్తనశాల" "అవతార్" మొదలగు చిత్రాల్లోని పాటలు ఇందుకు ఉదాహరణం.

కానీ, నేటి పాటలలో సాహిత్యమూ లేదు సంగీతమూలేదు. నేడు సంగీతం ఎంతో అభివృద్ధిలోకి వచ్చింది. సాహిత్యం ఉత్తమమైన పాటలు ఎన్నో ఉన్నాయి. వాటిని వదలి ప్రేమికులు సినిమాలలో పాటలు వినిపించడం ఎంతో అన్యాయం.

ఒక పాట అంటే సవరసాలుఅనే లో ఇమిడి పరిమంది ప్రేక్షకులను మురిపించే విధంగా ఉండాలికానీ, పాటను వినుప నివ్వకుండా ఉండడం చిత్రసీమకే అవమానం. ఇక ముందైనా చిత్రానికి తగ్గట్టుగా ఉత్తమమైన సంగీతముతో గూడిన పాటలు పెట్టాలని చిత్రపరిశ్రమలోని పెద్దలకువిన్నవించుకుంటున్నాను.

వికుమళ్ళ కృష్ణమూర్తి

కాలికఒర